

చప్పట్లతో ఆడుకునే వాళ్లం



యైటింక్లయిన్‌కాలనీ: మా కాలంలో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ పాట పాడుకుంటూ ఆడుతూ ఉండేవాళ్లం. డీజే సౌండ్స్ లేకుండా చప్పట్లు కొడుతూ ఒకరు పాట పాడితే అదే పాటను మిగతావారు పాడుతూ ఆనందంతో చిన్నా, పెద్ద తేడా లేకుండా ఆడుకున్నాం. – కత్తెర్ల లక్ష్మి, యైటింక్లయిన్‌కాలనీ

బతుకమ్మ వచ్చిందంటే సంబురం



కమాన్‌పూర్: బతుకమ్మ పండుగ వచ్చిందంటే చాలా సంబరపడుతాం. ప్రతీరోజు బతుకమ్మ పేర్చి గుడి వద్ద బతుకమ్మ పెట్టి వాడలో ఉండే నాతోటి స్నేహితులతో బతుకమ్మ పాటలు, ఆటలు ఆడుతుంటే చాలా సంతోషంగా ఉంటుంది. తొమ్మిదిరోజుల పాటు బతుకమ్మ ఆటపాటలతో సంతోషంగా గడుపుతాం. – చెప్యాల సుమన, కమాన్‌పూర్

పూర్వీకుల నుంచి వస్తున్న పండుగ



రామగిరి: తరాతరాలుగా బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నాం. మన సంస్కృతి, సంప్రదాయాలు అద్దం పట్టే పండుగ ఇది. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి నైవేద్యాలు తయారుచేసి గౌరమ్మకు సమర్పిస్తాం. తొమ్మిదిరోజులు సాయంత్రం బతుకమ్మలతో ఆటపాటలతో ఉత్సాహంగా గడుపుతాం. – కాట పూజిత, కల్వచర్ల

క్లుప్తంగా

అక్రమ నిర్మాణం కూల్చివేత



మంథని: పెద్దపల్లి – మంథని ప్రధాన రహదారి మధ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని మంగళవారం కూల్చివేసినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకన్న తెలిపారు. 1013 సర్వే నంబర్‌లో గల స్థలంలో వొల్లాల నవ్య అనుమతికి మించి భవన నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలు.. జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు అక్రమ నిర్మాణాన్ని తొలగించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా అడ్డంకులు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

రెండేళ్ల క్రితం కోర్టుకు..

మంథని మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై రెండేళ్ల క్రితం కోర్టును ఆశ్రయించగా, కోర్టు ఆదేశాల మేరకు పలు కట్టడాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. కానీ, కొద్దిరోజులకే ఆ కట్టడాలను మళ్లీ సర్దుబాటు చేసుకున్నారు. తాజాగా అక్రమ నిర్మాణంపై హైకోర్టు నుంచి ఆదేశాలు రావడంతో మున్సిపల్ అధికారులు మరోమారు కొరడా ఝుళిపించారు. మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా, సెట్ బ్యాక్ పాటించకుండా, మున్సిపల్ లీజ్ స్థలాల్లోనూ అక్రమ నిర్మాణాలు సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

డ్రగ్స్, గంజాయిని తరిమేద్దాం



ర్యాలీలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ మనోహర్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో బాలికల జూనియర్ కాలేజీ విద్యార్థినులు, హన్మంతునిపేటలో బాలుర జూనియర్ కాలేజీ విద్యార్థులు మంగళవారం గంజాయి, డ్రగ్స్‌లాంటి మత్తు పదార్థాలను తరిమేయాలని అవగాహన కల్పించారు. ర్యాలీలో శాతవాహన యూనివర్సిటీ కోఆర్డినేటర్ మనోహర్ పాల్గొన్నారు. ప్రోగ్రాం అధికారులు నరహరి, సదయ్య, రాజేంద్రప్రసాద్ కార్యదర్శి తిరుపతి, అధ్యాపకులు ప్రసూన, శ్రీలత, పుష్పలత, అశోక్, కుమారస్వామి, శ్రీనివాస్, నర్సింహరాజు, వి, మమత, దివ్య ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కాలనీ పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం, మాజీ కార్పొరేటర్ కిషన్‌రెడ్డి, గోపాల్‌రావు, బాలరాజు, రాకేశ్, రాంచందర్, కుమాన్‌నాయక్, సతీశ్, కుమార్ యాదవ్, రాయమల్లు పాల్గొన్నారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లోని సాయి సేవాసమితిలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు. బీఆర్‌ఎస్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ అధ్యక్షుడు బుర్ర శంకర్‌గౌడ్, కృష్ణవేణి పాల్గొన్నారు.

ఉత్తమ సేవా అవార్డు అందుకున్న రాజేశ్



యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్ కాలనీకి చెందిన జిల్లా బ్లూక్రాస్ ఇన్‌చార్జి గుండేటి రాజేశ్ అక్కినేని అమల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లో నిర్వహించిన 33వ బ్లూక్రాస్ వార్షిక వేడుకల సందర్భంగా ఈ పురస్కారం అందుకున్నారు. 28ఏళ్ల నుంచి రాజేశ్ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు మూగజీవుల విషయంలో బాధ్యతగా వ్యవహరిస్తున్నందుకు అవార్డు అందజేశారు.

25న ఉచిత నేత్రవైద్య శిబిరం

కమాన్‌పూర్: మండల కేంద్రంలో కమాన్‌పూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 25న ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయిన్స్‌క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి తెలిపారు. రేకుర్తి కంటి ఆస్పత్రి వైద్యుల పర్యవేక్షణలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు



రామగుండం: శ్రీగజానన్ యూత్ మండపంలో..



పెద్దపల్లిరూరల్: పూజల్లో మంత్రి వివేక్

పెద్దపల్లిరూరల్/రామగుండం/జూలపల్లి/సుల్తానాబాద్/కమాన్‌పూర్/ఓదెల/గోదావరిఖని టౌన్/ఎలిగేడు: దుర్గామాత శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా రెండోరోజు పలు ప్రాంతాల్లో శ్రీబాలత్రిపురసుందరి దేవిగా, బ్రహ్మచారిణి దేవిగా, గాయత్రిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ఉత్సవ మండపాలలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రాలతో భక్తులకు తీర్థ ప్రసాదాలు, ఆశీస్సులు అందజేశారు.



సుల్తానాబాద్: పూసాలలో పూజలు



కమాన్‌పూర్‌లో..



ఓదెల: పిట్టలఎల్లయ్యపల్లెలో..



ఎలిగేడు: ప్రత్యేక పూజల్లో భక్తులు

ఐఎన్‌టీయూసీ ఎన్టీపీసీ ఉద్యోగుల పక్షపాతి

జ్యోతినగర్: జాతీయ కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ ఉద్యోగుల పక్షపాతి అని, హక్కులు సాధించడంలో పెద్దన్న పాత్ర పోషిస్తుందని ఐఎన్‌టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి, ఎన్టీపీసీ ఎన్‌బీసీ సభ్యుడు బాబర్ సలీంపాషా అన్నారు. మంగళవారం ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని ఐఎన్‌టీయూసీ అనుబంధ ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులకు తమపై విశ్వసనీయత ఉందని, యూనియన్ల భవిష్యత్ తేల్చే ఈ ఎన్టీపీసీ రామగుండం ఉద్యోగ గుర్తింపు ఎన్నికల్లో తాము భారీ మెజార్టీతో గెలువనున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 25న జరగనున్న ఉద్యోగ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్టీయూసీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్, నాయకులు వేముల కృష్ణయ్య, ఆరెపల్లి రాజేశ్వర్, సువర్తన్‌రావు, మణికంఠ, రమేశ్, కందుల స్వామి, భాస్కర్, చిన్నయ్య, సత్యనారాయణగౌడ్, కొత్త శ్రీనివాస్, సమ్మిరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాబర్ సలీంపాషా

సంక్షిప్త వార్తలు

• లాభాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం సాధించిన వాస్తవ లాభాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతేడాది 16.93శాతం లాభాల్లో వాటా ఇచ్చారని, ఈసారి 12.8శాతం మాత్రమే కార్మికులకు లాభాలు ప్రకటించి మోసం చేశారన్నారు. ఇప్పటికైనా వాస్తవ లాభాలపై 34శాతం వాటా పంపిణీ చేసేందుకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

• లేఅవుట్ లేని నిర్మాణాలపై నివేదిక ఇవ్వండి

సుల్తానాబాద్: మండలంలోని నీరుకుల్ల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 146, 147లో అనుమతి లేకుండా అక్రమ వెంచర్లు వేసిన నిర్మాణాలపై నివేదిక ఇవ్వాలని డీపీవో వీరబుచ్చయ్య ఎంపీవో సమ్మిరెడ్డికి ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కోటగిరి రమేశ్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన డీపీవో 7రోజుల్లో రోజుల్లో విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు.

• 25న హుండీల లెక్కింపు

కమాన్‌పూర్: మండల కేంద్రంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీఆదివరాహస్వామి ఆలయంలోని హుండీలను 25న లెక్కించనున్నట్లు ఆలయ ఈవో కాంతరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొన్నినెలల నుంచి స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు హుండీలో వేసిన కానుకలు లెక్కించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల భక్తులు హుండీల లెక్కింపులో పాల్గొనవచ్చన్నారు.

• మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఓదెల: మండలంలోని జీలకుంట, ఓదెల గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం క్షీరాభిషేకం చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శనిగరపు రమేశ్, నాయకులు ఎర్రవెల్లి అనిల్‌రావు, తీర్థాల కుమార్, భాస్కర్‌రెడ్డి, చర్లపల్లి రాజుగౌడ్, భూషణవేణి సత్యనారాయణ, శివ, అనిల్, లింగారెడ్డి పాల్గొన్నారు.

• బీసీ అసోసియేషన్ ఆర్జీ–1 ఉపాధ్యక్షుడిగా పెంచాల తిరుపతి

గోదావరిఖని: సింగరేణికాలరీస్ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్జీ–1 ఉపాధ్యక్షుడిగా జీడీకే–2వ గనిలో మైనింగ్ సర్దార్‌గా పనిచేస్తున్న పెంచాల తిరుపతిని నియమించారు.

• నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు

రామగిరి: నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మంథని అబ్కారీ ఎస్సై సాయికుమార్ అన్నారు. మండలంలోని బేగంపేట, పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వకీల్‌పల్లి ప్లాట్స్‌లో గుడుంబా విక్రయిస్తున్న పలువురిని పట్టుకుని మంగళవారం తహసీల్దార్ సుమన్ ఎదుట బైండోవర్ చేశారు. సిబ్బంది మహేందర్, రాజ్‌కుమార్, హేమలత, రవి ఉన్నారు.

• సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

రామగుండం: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ ప్రజాపంథా, రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం అంతర్గాం మండలం పెద్దంపేటలో ఉమ్మడి జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు యూరియా అందించటంలో విఫలమైందని, వెంటనే రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు.

• అభివృద్ధిపై చర్చకు సిద్ధం

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్‌లో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధమని ఆ పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, మాజీ జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. కాల్వశ్రీరాంపూర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని మల్యాల–పోచంపల్లి మధ్య నక్కల వాగు ఒర్రెపై వంతెన నిర్మాణం కాంగ్రెస్ నాయకులు విస్మరించడంతో రైతులు కష్టాలపాలవుతున్నారని ఆరోపించారు.

• మంత్రి వివేక్‌కు సన్మానం

జ్యోతినగర్: రాష్ట్ర కార్మిక, గనులశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని సన్మానించారు. ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని ఐఎన్‌టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా ఇంటికి మంగళవారం రావడంతో ఆయన మంత్రికి శాలువా కప్పి సన్మానించారు.

• డైరెక్టర్‌కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ నోటీసు

గోదావరిఖని: స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్‌కి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా స్త్రీనిధి మాజీ రీజనల్ మేనేజర్ ఎం.అరుణ్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్త్రీనిధి ఎంప్లాయీస్ అసోసియేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగుల హక్కులు, సౌకర్యాలను సంస్థకు చెందిన సీఎస్‌ఆర్, ఎస్సీఅండ్‌ఎస్టీ సబ్ నిధుల మళ్లింపు గురించి అడిగినందుకు తనను విధుల నుంచి తొలగించి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. దీనిపై విచారణ జరపాలని కమిషన్ రామగుండం సీపీకి సూచించగా, గోదావరిఖని ఏసీపీని విచారణకు ఆదేశించినట్లు తెలిపారు.

• అక్రమ కేసులు ఎత్తివేయాలి

గోదావరిఖనిటౌన్: బండి సంజయ్ అరెస్ట్‌కు నిరసనగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసినందుకు అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం స్థానిక బీజేపీ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టింది. వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, జిల్లా మాజీ కార్యదర్శి జక్కుల నరహరి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేసులో ఉన్న బీజేపీ నాయకులు పిడుగు కృష్ణ, లక్ష్మణ్, సురేశ్, డేవిడ్‌రాజు, రవి, మహేశ్, వాసు, పవన్‌కుమార్, యాదగిరి మంగళవారం గోదావరిఖని కోర్టుకు హాజరయ్యారు.

వేడుకలకు ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జీఎం సుధాకర్‌రావు

రామగిరి: రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలకు తగిన ఏర్పాట్లు చేయాలని రామగుండం జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సూచించారు. మండలంలోని సెంటినరీకాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఉత్తమంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 10 ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్ బాబు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సర్వే అధికారి జనార్దనరెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, డీవైపీఎం వి.సునీల్‌ప్రసాద్, ఎస్‌ఈ చక్రవర్తి, సివిల్ ఈఈ మనోజ్ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే చందర్



కేటీఆర్‌కు మొక్క అందజేస్తున్న చందర్

గోదావరిఖని: తన పుట్టిన రోజు సందర్భంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కేటీఆర్ ఆయనను సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

వర్క్‌షాప్ జీఎంకు సన్మానం



సన్మానిస్తున్న అధికారులు

గోదావరిఖని: కార్పొరేట్ వర్క్‌షాప్ జీఎంగా పనిచేస్తూ ఈనెలఖారున ఉద్యోగ విరమణ పొందనున్న ఫిట్జ్‌రాల్డ్ యేసురత్నంను మంగళవారం సన్మానించారు. ఆర్జీ–2 జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం రాముడు సన్మానించారు. పర్సనల్ డీజీఎం అరవిందరావు, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, సివిల్‌డీజీఎం ధనుంజయ, స్టోర్స్ డీజీఎం సుజన్‌మెహ్రా, వర్క్‌షాప్ డీజీఎం రాంరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి అవార్డు



గడ్డం జగదీశ్వర్

జ్యోతినగర్: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్–2025కు గడ్డం జగదీశ్వర్ ఎంపికైనట్లు హైదరాబాద్‌లోని శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు తెలిపారు. ఎన్టీపీసీ అన్నపూర్ణకాలనీ దుర్గయ్యపల్లె ప్రభుత్వ పాఠశాలలో ఆయన ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఆంగ్లంలో సర్వతోముఖాభివృద్ధి, విద్యారంగానికి అందిస్తున్న విశిష్ట సేవలు, కిచెన్ గార్డెన్‌లో మొక్కల పెంపకం, సాంస్కృతిక, స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాల నిర్వహణలో సేవలు అందిస్తున్నందుకు ఆయనను ఎంపిక చేశారు. 25న అవార్డు అందజేస్తారని పేర్కొన్నారు. ఆయనను పలువురు అభినందించారు.

కబడ్డీ పోటీలకు ఎంపిక

గోదావరిఖనిటౌన్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న హర్షవర్ధన్ ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు రామగుండం మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జింక మల్లేశం తెలిపారు. 25 నుంచి 28వ తేదీ వరకు నిజామాబాద్‌లో రాష్ట్ర స్థాయి ఎంపికపోటీలు జరగనున్నట్లు పేర్కొన్నారు.

ఏకపక్షంగా లాభాల వాటా ప్రకటన



మాట్లాడుతున్న సీతారామయ్య

గోదావరిఖని: లాభాల వాటా చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఏకపక్షంగా ప్రకటించి కార్మికులకు అన్యాయం చేసిందని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లాభాల వాటా ప్రకటన విషయంలో యాజమాన్యం గుర్తింపు సంఘంతో చర్చించకుండా ఏకపక్షంగా వ్యవహరించిందని విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులతో లాభాలు వస్తున్నాయని చెప్తున్న యాజమాన్యం వారికి రూ.10వేల బోనస్ అడిగితే, కేవలం రూ.500 పెంచి రూ.5,500 మాత్రమే ప్రకటించారన్నారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, వైవీరావు, కందుకూరి రాజారత్నం, జీగురు రవీందర్, గౌతం గోవర్ధన్, తొడుపునూరి రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

వాస్తవ లాభాల్లో 12.5శాతమే ప్రకటించారు



గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియాలో నిరసన తెలుపుతున్న మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని: సింగరేణి వాస్తవ లాభాల్లో కార్మికులకు 12.5 శాతం మాత్రమే చెల్లించి అన్యాయం చేశారని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి విమర్శించారు. పలు గనులపై మంగళవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. రూ.5లక్షలు రావాల్సిన లాభాల వాటా కేవలం రూ.1.95లక్షలకే పరిమితం అయ్యిందన్నారు. నాయకులు వడ్డేపల్లి శంకర్, చెల్పూరి సతీశ్, దూట శేషగిరి, ఉప్పులేటి తిరుపతి, మీస రాజు, భాస్కర్, దేవేందర్, నరేశ్, మధు పాల్గొన్నారు.

కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్..

వాస్తవ లాభాలపై వాటా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను మోసం చేసిందని టీబీజీకేఎస్ నాయకులు ఆరోపించారు. ఆర్జీ–2 ఏరియాలోని అన్నిగనులపై మంగళవారం నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. నాయకులు మాదాసు రాంమూర్తి, ఐలి శ్రీనివాస్, చెర్కు ప్రభాకర్‌రెడ్డి, ఐ.సత్యం, బేతి చంద్రయ్య, చల్లా రవీందర్ రెడ్డి, మామిడి తిరుపతి, ముస్కుల అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అన్యాయం

రామగిరి: సింగరేణి లాభాల పంపిణీలో కార్మికులకు అన్యాయం జరిగిందని టీబీజీకేఎస్ ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ఆరోపించారు. ఆర్జీ–3 ఏరియాలోని ఓసీపీ–1, 2, సీహెచ్‌పీ, అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు ఏరియాలోని గనులపై మంగళవారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కార్మికులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్‌రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, దేవ శ్రీనివాస్, ఈసంపల్లి రమేశ్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, పిట్ సెక్రటరీలు వి.వి.గౌడ్, దేవరకొండ తిరుపతి, కొత్తపల్లి సదానందం, వీరగోని సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఏరియా పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న జీఎం సుధాకర్‌రావు

రామగిరి: ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలు సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు అన్నారు. రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో మంగళవారం ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్‌టీయూసీ ప్రతినిధులతో జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, ఇతర సభ్యులతో జీఎం చర్చించారు. పలు అంశాలపై చర్చించారు. స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి, సాయికృష్ణ, టి.మల్లిక, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖర బాబు, కె.యాదయ్య, పీవో సి.హెచ్.వెంకటరమణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు సునీల్‌ప్రసాద్, మనోజ్, ప్రవీణ్, మేఘన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

రామగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల్లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం జరిగిందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న అన్నారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆర్జీ–3 ఏరియాలోని అన్ని డిపార్ట్‌మెంట్లలోని కాంట్రాక్టు కార్మికులు మంగళవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఆర్జీ–3 ఎస్‌వోటూ జీఎం ఎం.రాంమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. డివిజన్ నాయకులు రమేశ్, రాజనర్స్, నర్సయ్య, మొండయ్య, అంజమ్మ, ఓదెలు, శ్రీని వాస్, అజయ్, లింగయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి లాభాల్లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం జరిగిందని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.అశోక్ అన్నారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలో మంగళవారం వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. గట్టయ్య, సుగుణ, రాయమల్లు, పోచం, శంకరమ్మ, విజయలక్ష్మి, లింగయ్య, నాగరాజు, లక్ష్మి, సాయి నాయక్, నరేశ్ పాల్గొన్నారు.



పెద్దపల్లిరూరల్: ట్రినిటి డిగ్రీ, పీజీ కాలేజీలో..



సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవనంలో..



గోదావరిఖనిటౌన్: బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



కాల్వశ్రీరాంపూర్: డిగ్రీ కళాశాలలో..

మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్/కాల్వశ్రీరాంపూర్/గోదావరిఖనిటౌన్: పెద్దపల్లిలోని ట్రినిటి డిగ్రీ, పీజీ కాలేజీలో, సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్‌లో, కాల్వశ్రీరాంపూర్ వాసవి డిగ్రీకళాశాలలో, గోదావరిఖని స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.

రైల్వేస్టేషన్‌కు నేమ్ బోర్డు బిగింపు



నేమ్ బోర్డును బిగించిన అధికారులు

రామగుండం: అమృత్ భారత్ పథకంలో భాగంగా రూ.కోట్లాది నిధులతో రామగుండం రైల్వేస్టేషన్ ఆధునీకరించిన విషయం తెలిసిందే. ఓ వైపు పనులు కూడా పూర్తి కాకముందే నెల రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి ఏకంగా రైల్వేస్టేషన్ పేరు ఉన్న బోర్డులు కుప్పకూలింది. 'పేరు లేని రైల్వేస్టేషన్' పేరుతో సాక్షి దినపత్రికలో ఆగస్టు 18న కథనం ప్రచురితమైంది. స్పందించిన రైల్వేశాఖ తెలుగు, హిందీ, ఇంగ్లీషు, ఉర్దూ భాషలతో కూడిన బోర్డులను రైల్వేస్టేషన్ ఎదుట బిగించారు.